# బాస్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నకుమార్



నిత్యావసరాల పంపిణీ చేస్తున్న రత్నకుమార్ తదితరులు

గుంటూరు లీగల్, జులై 5 (ప్రభన్యూస్) : కరోనా మహమ్మారి వల్ల సంవత్సర కాలంగా ఇబ్బందులు పడుతున్న న్యాయవాద గుమస్తాలను ఆదుకునేందుకు భారత అభ్యుదయ సేవ సమితి(బాస్)వంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవటం ఎంతైనా అభినందనీయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కె రత్నకుమార్ పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు చుక్క పీటర్ పాల్ స్థాపించిన బాస్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు పరిధిలోని 110 మంది న్యాయవాద గుమస్తాల కుటుంబాలకు నిత్యావసరాలు అందజేశారు. బాస్ సంస్థ చీఫ్ కోఆర్డినేటర్ చుక్క జోసెఫ్ ఆంటోని మాట్లాడుతూ సంవత్సరం నర కాలంగా తమ సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు నగరంతో పాటు రూరల్ మండలాల్లోని 12 వేలకుటుంబాలకు నిత్యా వసరాలు అందించడంతోపాటు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో హెచ్ఐవి, ఎయిడ్స్ పీడిత బాధితులకు పౌష్టికాహారాన్ని, మందులను అందిస్తున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లాబార్ అసోసియేషన్అధ్యక్షులు విష్ణు మొలకల శివ నాగేశ్వరరావు, కార్యదర్శి చిగురుపాటి సాయి వరప్రసాద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి విజయకుమార్, డి ఉమామహేశ్వరరావు, బాస్ సంస్థ సభ్యులు చుక్క చంద్రపాల్, ఏ.మధుసూదన్ రావు, పి.నాగరాజు న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది కనపాల రాజేష్, వాణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Tue, 06 July 2021
https://epaper.prabhanews.com/c/61620652

# న్యాయవాద గుమస్తాలకు నిత్యావసరాలు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

గుంటూరు జిల్లా కోర్టులో పని చేస్తున్న 110 మంది న్యాయవాది గుమస్తాలకు సోమవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. వీటిని భారత అభ్యుదయ సేవా సమితి చీఫ్ కో-ఆర్డినేటర్ ఆంటోనీ, జువైనెల్ వెల్ఫేర్ సర్వీసెస్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్ సభ్యులు విజయ్‌కుమార్ సహాయ సహకారాలతో అందించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నకుమార్ మాట్లాడుతూ కరోనా కాలంలో న్యాయవాద గుమస్తాలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, పనుల్లేక ఆకలితో ఇబ్బంది పడ్డం ప్రత్యక్షంగా గమనించామని పేర్కొన్నారు. వారికి సాయమందించాలని జోసెఫ్ ఆంటోని, విజయ్‌కుమార్‌ను సంప్రదించి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వారి ప్రతిపాదనలను జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుమ్మడి గోపిచంద్ అంగీకరించి ఆదేశాలిచ్చారని పేర్కొన్నారు. ప్రజలకు సేవలందించడంలో ఇతర స్వచ్ఛంద సంస్థలతో కలిసి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ముందుపీఠిన ఉంటుందని, మరిన్ని కార్యక్రమాలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.శివనాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ జి.సాయివరప్రసాద్, కోశాధికారి డి.ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు కె.భరద్వాజ, న్యాయవాదులు పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందిస్తున్న రత్నకుమార్, తదితరులు

# సామాజిక సేవలు అభినందనీయం

గుంటూరు కల్చరల్, జూన్11, ప్రభాతవార్త : పేద ప్రజలతో పాటు ఉపాధ్యాయులు, కరోనా, హెచ్ఐవి పీడిత ప్రజల కోసం పౌష్టికాహారం, నిత్యావ సరాలతో ఆదుకుంటున్న "బాస్" స్వచ్ఛంద సంస్థ సామాజిక, మానవతా సేవలు ప్రశంసనీయమని జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మరియు జిల్లా కరోనా నోడల్ అధికారి మధ ుసూదన్‌రావు పేర్కొన్నారు .భారత్ అభ్యుదయ సేవాసమితి (బాస్) ఆధ్వర్యంలో స్థానిక ఏటి అగ్రహారం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో 150మంది ప్రైవేటు ఉపాధ్యాయులతో పాటు పాస్టర్లు, కోవిడ్ బారి నుంచి కోలుకున్న పేదలకు 10కిలోల చొప్పున బియ్యం, కూరగాయలు, క ందిపప్పు, నూనెలు, సబ్బులు, టూత్ పేస్టులు, తదితర నిత్యావసరాలు అందజేశారు.



గుంటూరు వార్త
Sat, 12 June 2021
https://epaper.vaartha.com/c/6107977

# సేవా కార్యక్రమాల నిర్వహణ అభినందనీయం

గుంటూరు కల్చరల్, జూలై5, ప్రభాతవార్త : కరోనా మహమ్మారి వల్ల గత సంవత్సర కాలంగా ఇబ్బందులు పడుతున్న న్యాయవాద గుమస్తాలను ఆదుకునేందుకు భారత అభ్యుదయ సేవాసమితి వంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి ఆదుకోవడం ఎంతైన అభినందనీయమని జిల్లా



న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కె.రత్నకుమార్ పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు చుక్కా పీటర్‌పాల్ స్థాపించిన భారత అభ్యుదయ సేవా సమితి (బాస్) ఆధ్వర్యంలో జిల్లా కోర్టు పరిధిలోని 110మంది న్యాయవాద గుమస్తాల కుటుంబాలకు బియ్యం, వంటనూనె, సోపులు, కందిపప్పు, పేస్టులు ఇతర నిత్యావసరాలు అందజేశారు. బాస్ సంస్థ చీఫ్ కో-ఆర్డినేటర్ చుక్కా జోసెఫ్ ఆంథోని మాట్లాడుతూ గత ఏడాదిన్నర కాలంగా తమ సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు నగరంతోపాటు రూరల్ మండల్లాలోని 12వేల కుటుంబాలకు నిత్యావసరాలు అందించడంతోపాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో హెచ్ఐవి, ఎయిడ్స్ పీడిత బాధితులకు పౌష్టికాహారాన్ని, మందులను అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు, మొులకల శివ, నాగేశ్వరరావు, కార్యదర్శి చిగురుపాటి సాయి వరప్రసాద్, జిల్లా బాలల సంరక్షణాధికారి విజయ్‌కుమార్, డి. ఉమామహేశ్వరరావు, బాస్ సంస్థ సభ్యులు చుక్కా చంద్రపాల్, ఏ. మధుసూదన్‌రావు, పి. నాగరాజు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది కనపాల రాజేష్ వాణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు వార్త
Tue, 06 July 2021
https://epaper.vaartha.com/c/61618948

జగన్



...ు జనం మధ్యకు
...ాల్లో పాల్గొంటే..
...లు, అభిమానులు
...ు. అలాగే పార్టీ
...టుంది. వీళ్లంతా
...ోనా వ్యాప్తి కూడా
...ంతో జగన్ చాలా
...తను ఇచ్చారు.ఆ
...ల్లాల పర్యటనలకు
... కడప, పక్క జిల్లా
...ంత్రి వైఎస్ జగన్
...డప, అనంతపురం
... ముందుగా సొంత
...త కడప జిల్లాలో
... జగన్ హాజరు
... కార్యక్రమాలు
...ాయ దినోత్సవం
... జగన్ పర్యటన
...న్నారు. చిన్నపాటి
... కాస్త సద్దుమణిగిన
...లకు సమాయత్తం

వే..



...ు.కరోనా తీవ్రత

# "బాస్" స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం


జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె రత్నకుమార్



గుంటూరు, 5 జులై (కాకతీయ)కరోనా మహమ్మారి వల్ల గత సంవత్సర కాలంగా ఇబ్బందులు పడుతున్న న్యాయవాద గుమస్తాల ను ఆదుకునేందుకు భారత అభ్యుదయ సేవ సమితి వంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవటం ఎంతైనా అభినందనీయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కె రత్నకుమార్ పేర్కొన్నారుమాజీ శాసనసభ్యులు చుక్క పీటర్ పాల్ స్థాపించిన భారత అభ్యుదయ సేవా సమితి (బాస్) ఆధ్వర్యంలో జిల్లా కోర్టు పరిధిలోని 110 మంది న్యాయవాద గుమస్తాల కుటుంబాలకు బియ్యం, వంట నూనె, సోపులు, కందిపప్పు, పేస్టులు ఇతర నిత్యావసరాలు అందజేశారు.బాస్ సంస్థ చీఫ్ కోఆర్డినేటర్ చుక్క జోసెఫ్ ఆంటోని మాట్లాడుతూ గత సంవత్సరం నర కాలంగా తమ సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు నగరం తో పాటు రూరల్ మండలాల్లోని 12 వేల కుటుంబాలకు నిత్యావసరాలు అందించడంతోపాటు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో హెచ్ఐవి, ఎయిడ్స్ పీడిత బాధితులకు పౌష్టికాహారాన్ని, మందులను అందిస్తున్నట్లు వివరించారుఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు మొలకల శివ నాగేశ్వరరావు, కార్యదర్శి చిగురుపాటి సాయి వరప్రసాద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి విజయకుమార్, డి ఉమామహేశ్వరరావు, బాస్ సంస్థ సభ్యులు చుక్క చంద్రపాల్, ఏ. మధుసూదన్ రావు, పి నాగరాజు న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది కనపాల రాజేష్ వాణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

# విద్యా రంగంలో గురుకుల వ్యవస్థ అభివృద్ధి చెందాలి

-- శాసన మండలి సభ్యులు డొక్కా



ని...
గ్రీన్...



కాకతీయ...
అంబాసిడర్లు...
వినియోగించ...
పట్ల సోమవ...
పంచాయతీ...
తరలించే వ...
సూపరింటెంట్ స...
వారు మాట...
నిర్వహిస్తున్న...
విధులకు వి...
పనిని సకాల...
ఉద్యోగాల న...
జరిగిన ఈ...
చెంచయ్యను...
నుండి తొల...
వాస్తవమేనని...
తీసుకు వెళ్లడ...
అవుతాయని...
తెలియజేయ...



# పేదలకు నిత్యావసరాల పంపిణీ

పల్లెకోన(భట్టిప్రోలు): కరోనా ప్రభావంతో పనులు లేక అల్లాడుతున్న పేదలను ఆదుకునేందుకు భారత అభ్యుదయ సేవా సమితి స్వచ్ఛంద సేవా సంస్థ ముందుకు రావడం అభినందనీయమని అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శేరు శ్రీనివాసరావు పేర్కొన్నారు. భట్టిప్రోలు మండలం పల్లెకోనలో 200ల మంది పేదలకు మంగళవారం సంస్థ ఆధ్వ ర్యంలో నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ చేశారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ ద్వారా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో సంస్థ చీఫ్ కో–ఆర్డినేటర్ జోసఫ్ ఆంథోని, గ్రామ సర్పంచ్ బొల్లెద్దు రాజమ్మ ప్రతాప్ గ్రామ పెద్దలు నూతక్కి అరుణరావు, మండవ రామకోటేశ్వరరావు, నూతక్కి చినబాబు, దున్నా తిరుపతిబాబు, పి. కిరణ్‌కుమార్, ఎస్. ప్రభాకర్, యు. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాక్షి గుంటూరు
Wed, 21 July 2021
https://epaper.saksh

# ఎయిడ్స్ బాధితులకు చేయూత

## బాస్ స్వచ్ఛంద సంస్థ

**గుంటూరు సిటీ జులై 6 (ప్రభ న్యూస్)** దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న రోగులను ఆదుకోవడంలో బాస్ స్వచ్ఛంద సంస్థ ఎల్లవేళల ముందుంటుందని ఆ సంస్థ చీఫ్ కోఆర్డినేటర్ జోసెఫ్ అంతోని అన్నారు. కొత్తపేట మహిళా మండలి ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మంగళవారం బాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ చీఫ్ కోఆర్డినేటర్ జోసెఫ్ అంతోని చేతుల మీదుగా న్యూట్రిషన్ ఫుడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో జీవించాలంటే పోషక పదార్థాలతో కూడిన ఆహారం ఎంతో అవసరం అన్నారు. బాస్ స్వచ్ఛంద సంస్థ ద్వారా దీర్ఘకాలికంగా బాధపడే రోగులకు మాత్రమే కాకుండా పేద విద్యార్థులకు విద్య, పేద కుటుంబాలకు ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పి స్వచ్ఛందంగా సేవలను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బాస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, కొత్తపేట మహిళా మండలి నాయకురాళ్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ
Wed, 07 July 2021
https://epaper.prabhanews.com/c/61651(

# 'బాస్' స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె రత్నకుమార్



**గుంటూరు, జులై 5 (ఆంధ్రపత్రిక) :** కరోనా మహమ్మారి వల్ల గత సంవత్సర కాలంగా ఇబ్బందులు పడుతున్న న్యాయవాద గుమస్తాల ను ఆదుకునేందుకు భారత అభ్యుదయ సేవ సమితి వంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఆదుకోవటం ఎంతైనా అభినందనీయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కె రత్నకుమార్ పేర్కొన్నారు. మాజీ శాసనసభ్యులు చుక్క పీటర్ పాల్ స్థాపించిన భారత అభ్యుదయ సేవా సమితి (బాస్) ఆధ్వర్యంలో జిల్లా కోర్టు పరిధిలోని 110 మంది న్యాయవాద గుమస్తాల కుటుంబాలకు బియ్యం, వంట నూనె, సోపులు, కందిపప్పు, పేస్టులు ఇతర నిత్యావసరాలు అందజేశారు. బాస్ సంస్థ చీఫ్ కోఆర్డినేటర్ చుక్క జోసెఫ్ ఆంటోని మాట్లాడుతూ గత సంవత్సరం నర కాలంగా తమ సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు నగరం తో పాటు రూరల్ మండలాల్లోని 12 వేల కుటుంబాలకు నిత్యావసరాలు అందించడం తోపాటు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో హెచ్ఐవి, ఎయిడ్స్ పీడిత బాధితులకు పౌష్టికాహారాన్ని, మందులను అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు మొలకల శివ నాగేశ్వరరావు, కార్యదర్శి చిగురుపాటి సాయి వరప్రసాద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి విజయకుమార్, డి ఉమామహేశ్వరరావు, బాస్ సంస్థ సభ్యులు చుక్క చంద్రపాల్, ఏ. మధుసూదన్ రావు, పి నాగరాజు న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది కనపాల రాజేష్, వాణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



శానిటైజర్‌లు, మాస్కులు అందజేస్తున్న బాస్ సంస్థ ప్రతినిధులు

**సత్తెనపల్లి, మే 20 (ప్రభన్యూస్) :** ది భరత్ అభ్యుదయ సేవా సంస్థ (బాస్) గుంటూరు వారు గురువారం సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాల సిబ్బందికి మాస్కులు, శానిటైజర్లు, ఫేస్ మాస్కులు, గ్లౌజ్‌లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుష్మాకు అందజేశారు. ఆమె చేతులు మీదుగా సిబ్బందికి పంపిణీ చేయించారు. అంతే కాకుండా ఇక్కడ చికిత్స పొందుతున్న కరోనా పేషెంట్లకు డ్రైఫుడ్స్‌ను అందించారు. సంస్థ ప్రతినిధి చుక్కా చంద్రపాల్, ఛీఫ్ కో-ఆర్డినేటర్ జోసఫ్ ఆంథోని, వాలంటీర్ నాగరాజు, స్థానిక నాయకులు యార్డు మాజీ చైర్మన్ మాదంశెట్టి వేదాద్రి, నకరికల్లు జెడ్‌పిటిసి అభ్యర్థి షేక్ సైదా, గాండ్ల వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**నాదెండ్ల:** మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం గ్రామ ఎస్సీ కాలనీలో శనివారం ఆరు పూరిళ్లు అగ్నికి ఆహుతైన విషయం విదితమే. బాధితులకు ది భారత్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యావసరాలు, నగదును ఆదివారం పంపిణీ చేశారు. సంస్థ డైరెక్టర్ రవికుమార్, సర్పంచ్ కామినేని లలిత, మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు గుర్రం ఉపేంద్ర, కారసాల చంద్రయ్య, కామినేని నాగేశ్వరరావుతో కలిసి ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు, రూ.1,000 నగదును అందించారు.

సాక్షి గుంటూరు Mon, 21 June 2021
https://epaper.sakshi.com/

# ప్రైవేటు టీచర్లకు నిత్యావసరాలు అందజేత




నిత్యావసరాలు అందజేస్తున్న మధుసూదన్‌రావు

గుంటూరు అర్బన్,జూన్ 11 (ప్రభ న్యూస్):పేద ప్రజలతో పాటు ఉపాధ్యాయులు,కరోనా, హెచ్ఐవి పీడిత ప్రజల కోసం పౌష్టికాహారం,నిత్యావసరాల తో ఆదుకుంటున్న బాస్ స్వచ్ఛంద సంస్థ సామాజిక, మానవతా సేవలు ప్రశంసనీయమని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్,జిల్లా కరోనా నోడల్ అధికారి మధుసూదన్ రావు పేర్కొన్నారు. భారత్ అభ్యుదయ సేవాసమితి (బాస్) ఆధ్వర్యంలో స్థానిక ఏటి అగ్రహారం సెంట్రల్ పబ్లిక్‌స్కూల్ ఆవరణలో నూట 50 మంది ప్రైవేటు ఉపాధ్యాయులతో పాటు పాస్టర్లు,కొవిడ్ బారి నుంచి కోలుకున్న పేదలకు నిత్యావసరాలు అందజేశారు.ఈ సందర్భంగా బాస్ చీఫ్ కోఆర్డినేటర్ చుక్క జోసేఫ్ ఆంటోని మాట్లాడుతూ కొవిడ్ మహమ్మారి మొదటిసారి విజృంభించినప్పుడు 8 వేల మంది పేదలకు బియ్యం,నిత్యావసరాలు అందజేశామని చెప్పారు. రెండవ సారి కోవిడ్ వల్ల ఉపాధి కోల్పోయిన పేద ఉపాధ్యా యుల తో పాటు కరోనా బారిన పడిన 600 మందికి పౌష్టికాహారాన్ని అందించావుని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోవిడ్ కోఆర్డినేటర్ బి విజయ్ కుమార్, బాస్ సంస్థ ప్రతినిధి చుక్కా చంద్రపాల్, సెంట్రల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎస్ పి రామచంద్ర రావు,నాగరాజు, బండి రవి,మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

అంధ్రప్రభ Sat, 12 June 2021
https://epaper.prabhanews.com/c/61079881

రెగ్యులర్ టైమింగ్స్,ఉద్యోగులు అందరూ కార్యాలయాలకు వచ్చేలా మార్పులు

## బాస్ ఇండియా సేవా సేవా సంస్థ నిత్యావసర సరుకులు పంపిణి





గుంటూరు..పలనాడువార్త

గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో Bass india (Bharat abhyudaya seva samiti) సేవా సంస్థ కరొన టైంలో ఇబ్బంది పడుతున్న చిన్న చిన్న ఉద్యోగులు జీతాలు లేక ఇబ్బంది పడుతున్న వారిని చూసి బాస్ ఇండియా సేవా సేవా సంస్థ నిత్యావసర సరుకులను అందించడం జరిగింది, సత్తెనపల్లి, నడికుడిలో ప్రైవేటు టీచర్స్కి పదిహేను మందికి మరియు నడికుడిలో వలస కార్మికులు యాభై మంది దాకా సరుకులు పంపిణీ చేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో బాక్స్ సంస్థ ప్రతినిధి చుక్కా చంద్రపాల్ మరియు సీనియర్ అడ్వకేట్ జ్ఞాన రాజ్ పాల్, కొత్తా లక్ష్మయ్య , ముత్తినేని నాగేశ్వరరావు, సిద్దల మోహనరావు, సంస్థ వాలంటీర్ మధుసూదన్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇలాంటి మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు చీఫ్ కోఆర్డినేటర్ జోసఫ్ ఆంటోని ని సభ్యులు అభినందించినారు.

# సామాజిక సేవలు అభినందనీయం

● సాంఘిక సంక్షేమశాఖ డీడీ మధుసూదనరావు




నిత్యావసర వస్తువులు అందజేస్తున్న మధుసూదనరావు

గుంటూరు(విద్య), జూన్ 11: పేద ప్రజల కోసం భారతీయ అభ్యుదయ సేవా సమితి(బాస్) స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సామాజిక సేవలు ప్రశంసనీయమని సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్, కొవిడ్ నోడల్ అధికారి మధుసూధనరావు అన్నారు. శుక్రవారం ఏటీ అగ్రహారంలోని సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో సంస్థ ఆధ్వర్యంలో ఆయన నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. మొత్తం 50 మంది నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సమన్వయకర్త చుక్కా జోసెఫ్ అంటోనీ, బి.విజయ్‌కుమార్, చుక్కా చంద్రపాల్, సెంట్రల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎస్పీ రామచంద్రరావు, నాగరాజు, బండి రవి, మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీలకు నిత్యావసరాల పంపిణీ

దాచేపల్లి, జూన్ 12: పొట్టచేతపట్టుకొని వ్యవసాయ పనుల నిమిత్తం ఇతర జిల్లాల నుంచి వచ్చిన వలస కూలీలకు భారత అభ్యుదయ సేవాసమితి నిత్యావసర సరుకులు పంపిణీ చేసింది. శనివారం నడికుడి రైల్వేస్టేషన్ సమీపంలో నివాసముంటున్న

## కరోనా బాధితులకు పౌష్టికాహారం పంపిణీ

పిడుగురాళ్ల

దాచేపల్లి, మే 29 : భారత అభ్యుదయ సేవాసమితి గుంటూరు వారిచే హోం ఐసోలేషన్‌లో సేవలు పొందుతున్న బాధితులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. శనివారం దాచేపల్లి నగర పంచాయతీలోని నడికుడి, నారాయణపురం గ్రామాల్లో హోం ఐసోలేషన్‌లో ఉన్నవారికి ఇఏఎస్ఎస్ సంస్థ ప్రెసిడెంట్ గర్నేపూడి ప్రశాంతి, చీఫ్ కోఆర్డినేటర్ జోసఫ్ ఆంటోని, రైల్వే టీఐ జాన్‌బాబు, వెంకటేశ్వరరావు, జేఈ లింకన్, ఏఎన్ఎంలు అరుణకుమారి, సీతమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు. రైల్వేలోని శానిటేషన్ సిబ్బందికి కూడా పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.

కిత్స
డిన
దని
లకు
తరలి
డు.
పోలీ
హాన్ని
రు.
నపై

## బాధితులకు పోషకాహారం అందజేత

**నారాయణపురం (దాచేపల్లి), న్యూస్ టుడే:** భారత్ అభ్యుదయ సేవాసమితి ఆధ్వర్యంలో దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నడికూడి, నారాయణపురం ప్రాంతాల్లో కరోనాతో బాధపడుతున్న 60 మందికి శనివారం పోషకాహారాన్ని అందజేశారు. సమితి అధ్యక్షురాలు గర్నెపూడి ప్రశాంతి, చీఫ్ సమన్వయకర్త చుక్కా జోసఫ్ ఆంటోనీతో పాటు ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.